ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం 12-10-2025 | పేజీలు: 16



# భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై దాడి అమానుషం

- ఈ దాడి న్యాయవ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద దాడి చేయడమే
- చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
- ఈ నెల 13న అదిలాబాద్ జి ల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నల్ల జెండాలతో నిరసన
- ఈ ప్రదర్శనను విజయవంతం చేయాలి
- 17న జిల్లావ్యాప్తంగా అన్ని త హసీల్దార్ కార్యాలయల వద్ద నిరసన ప్రదర్శనలు
- తహసీల్దార్ లకు వినతిపత్రాలు
- ఈ నెల 22న హైదరాబాద్ లో భారీ నిరసన ప్రదర్శన
- అదిలాబాద్ జిల్లా నుండి పెద్ద సంఖ్యలో తరలివెళ్ళాలి
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ

7 లో

# మద్యం టెండర్లకు స్పందన కరువు..



## మంచిర్యాల తహసీల్దార్ కార్యాలయంలో ఎక్సైజ్‌శాఖ ఏర్పాటు చేసిన ప్రచార ఫ్లెక్సీ

- గడువు సమీపిస్తున్నా వ్యాపారుల నుంచి స్పందన కరువు
- గతంలో పోల్చితే భారీగా తగ్గిన దరఖాస్తులు
- విస్తృత ప్రచారం కల్పిస్తున్నా కానరాని ఫలితం
- చివరి రెండు రోజులపైనే అబ్కారీశాఖ ఆశలు

వైన్ షాపు టెండర్లకు నోటిఫికేషన్ విడుదలై 15 రోజులు కా వస్తున్నా ఆశించిన మేరకు స్పందన రావడం లేదు. టెండర్లు వేసేందుకు వ్యాపారులు ముందుకు రాక పోవడంతో టెండరింగ్ ప్రక్రియ బోసి పోతోంది. ప్రస్తు తం ఉన్న మద్యం దుకాణాల లైసెన్స్ గడువు నవంబర్ 30తో ముగియనుంది. దీంతో 2025-2027 సంవత్సరానికి గాను కొత్త లైసెన్సుల జారీకి ప్రభుత్వం గత నెల 25న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.



10లో

# ప్రతి సోమవారం జిల్లాలో ప్రజావాణి పునఃప్రారంభం

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ఖానాపూర్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి ) ప్రతి సోమవారం నిర్వహించే జిల్లాలోని ప్రజావాణి కార్యక్రమం పురం ప్రతి సోమవారం నిర్వహించే జిల్లాలోని ప్రజావాణి కార్యక్రమం పునర్ ప్రారంభిస్తున్నట్లు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రకటనలో తెలిపారు 2వ సాధారణ జెడ్ పి టి సి, ఎం పి టి సి ఎన్నికల నిర్వహణ కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 13వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా కొనసాగించబడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు దింతో ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యథాతథంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజలు, అర్జీదారులు తమ సమస్యలు, ఫిర్యాదులు, విజ్ఞప్తులను నేరుగా అధికారుల సమక్షంలో సమర్పించుకోవచ్చని చెప్పారు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ముఖ్య వేదికగా నిలుస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రకటనలో కోరారు.



# సైబర్ నేరాల పట్ల ప్రజలకు జాగ్రత్తలు తప్పనిసరి



- అమాయక ప్రజలు చైతన్యంగా ఉండాలి
- డబ్బు పై అత్యాశతో, ఉద్యోగం పై ఆసక్తితో, తక్కువ సమయంలో లోను వస్తుందని సైబర్ నేర గాళ్ల చేతిలో మోసపోతున్న ప్ర జలు
- ఆర్థిక నేరం, సోషల్ మీడియా నేరం, యూపీఐ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్ ఎలాంటి సైబర్ నేరాల కైన 1930 కి సంప్రదించాలి
- ఈవారం జిల్లాలో 11 సైబర్ ఫిర్యాదులు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

2లో

# 24, 25 న తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అం డ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 5 వ మహాసభలు

**ప్రతీ ఒక్కరూ హాజరై జయప్ర దం చేయండి**

**మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి**

**జీవో నెంబర్ 51 ని సవరించా లి**

**సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న**

**మహాసభల వాల్ పోస్టర్స్ వి డుదల**



ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి): తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూని యన్ సిఐటియు ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు ఆదిలాబాద్ జిల్లా కా ర్యాలయంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అం డ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర 5వ మహాసభ ల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటి యు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆ శన్న మాట్లాడుతూ గ్రామ పం చాయతీ ఉద్యోగ కార్మికుల హ క్కుల కోసం 5వ రాష్ట్ర మహాస భ మహబూబాబాద్ జిల్లాలోని గార్ల మండలంలో అక్టోబర్ 24, 25వ తేదీలలో జరుగుతున్నా యని, ఈ మహా సభల సంద ర్భంగా 24న జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున కార్మిక వ ర్గం తరలిరావాలని పిలుపు నిచ్చారు.రాష్ట్రంలో గ్రామపం చాయతీ ఉద్యోగ, కార్మికుల జీ వితాలు చాలా దుర్భర పరిస్థి తులను ఎదుర్కొం టున్నాయ ని, పంచాయతీ సిబ్బంది వేత నాల విషయంలో వినాయక చవితి పండుగకు గాని దసరా పండుగకు గాని వే తనాలు ఇ చ్చే పరిస్థితి లేదని పండుగకు పస్తులు ఉండే పరిస్థితి ఏర్ప డిందని, రాష్ట్రంలో మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల అనేక ప నులు చేయడం వల్ల కార్మికులు దాదాపు 200 పైన కార్మికులు చనిపోయారని వారికి ఇన్సూ రెన్స్ సౌకర్యం లేక అనేక కు కుటుంబాలు వీధిన పడ్డా య ని, పోరాటాలు చేస్తే తప్ప వేత నాలు వచ్చే పరిస్థితి లేదని, నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాలు అ మలు చేస్తామని హామీ ఇచ్చి గత ప్రభుత్వం తీసు కొచ్చిన వి ధానాలను ఈ ప్రభుత్వం అమ లు చేస్తుందని, తక్షణమే విధా నాన్ని మార్చుకోవాలని డిమాం డ్ చేశారు. రాష్ట్రంలో మరో మారు రాష్ట్ర మహాసభల సం దర్భంగా భవిష్యత్తు కార్యాచ రణతో పెద్ద ఎత్తున ఉద్యమా లను ఉధృతం చేయడానికి స న్నద్ధమవుతున్నామని, పంచా యతీ ఉద్యోగులకు 51 జీవో న వరించాలని, మల్టీపర్పస్ వర్క ర్ విధానం రద్దు చేయాలని, పాత కేట గిరీలను కొనసాగిం చాలని, రెండవ పిఆర్సి లో పం చాయతీ ఉద్యోగ కార్మికులను చేర్చి వేతనాలు చెల్లించాలని, కనీస వేతనాలు 26 వేల రూపాయల అమలు చేయాలని కరోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని అమలు చేయాల ని పిఎఫ్, ఈ ఎస్ ఐ చట్టబద్ధ మైన సౌకర్యాలు అమలు చే యాలని సిబ్బంది దహన ఖ ర్చులను పదివేల నుండి 30 వే ల రూపాయలకు పెంచాలని రిటర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్ష ల అమలు చేయాలని కోరు తూ ప్రమాదవశాత్తు చనిపో యిన కుటుంబాలకు 20 లక్షల ఎక్స్రేషియా ప్రకటించి ఆదు కోవాలని కోరారు. ఈ సంద ర్భంగా ఆదిలాబాద్ జిల్లాలో కార్మికులు మహాసభల్లో పాల్గొ ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రా మపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్. ఇంద్రా జ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్ర భాకర్, జిల్లా కోశాధికారి రవి జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రా వు, గంగన్న జిల్లా నాయకులు అంజయ్య, అకిన పెల్లి లస్మ న్న, ప్రమోద్, హనుమాన్ లు, రాజేందర్, నారాయణ, తదిత రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నిర్మాణాన్ని బలో పేతం చేయడం "సంఘటన్ శ్రీ జన్ అభియాన్" ప్రధానఉద్దేశం





- ఏఐసీసీ పరిశీలకులు నరేష్ కుమార్
- ప్రజల ఆశలను నెరవేర్చగల ఏ కైక శక్తి కాంగ్రెస్ పార్టీకే ఉంది
- టీపీసీసీ ఉపాధ్యాయులు ఆ త్రం సుగుణక్క

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ నిర్మాణాన్ని బలో పేతం చేయడం సంఘటన్ శ్రీ జాన్ అభియాన్ ప్రధాన ఉద్దే శం అని ఏఐసీసీ పరిశీలకులు నరేష్ కుమార్ అన్నారు. కొమ రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేం ద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ "సంఘటన్ శ్రీజన్ అభియాన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అబ్జర్వ ర్ నరేష్ కుమార్ ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారిని టీపీసీసీ ఉపా ధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శాలువాతో ఘనంగా సన్మానిం చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రే ణులు పాల్గొన్న ఈ సమావేశం లో అబ్జర్వర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ క మిటీలను మరింత సమర్థవం తంగా, బాధ్యతాయుతంగా తీర్చిదిద్దడం, కార్యకర్తలతో సమన్వయం పెంచడం, పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయ డం ఈ అభియాన్ ప్రధాన ఉద్దే శమని తెలిపారు. నాయకత్వ మార్పుతో పాటు ప్రతి కార్యక ర్తకు బాధ్యతాభారాన్ని పెంపొం దించడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. అనంతరం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగు ణక్క మాట్లాడుతూ పార్టీ ఆలో చనలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లేందుకు, మహిళలకు మరింత అవకాశాలు కల్పిం చేందుకు తన వంతు కృషి చే స్తానని, కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశలను నెరవేర్చగల ఏకైక శక్తిగా ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఆర్గ నైజర్ లు పులి అనిల్ కుమార్, అదువాల జ్యోతి, బత్తిని శ్రీని వాస్ గౌడ్, ఎమ్మెల్సీ దండే విట్ట ల్, డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్ర సాద్ రావు, నియోజకవర్గ ఇ న్చార్జ్ శ్యాం నాయక్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, పలువు రు జిల్లా కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలకు జాగ్రత్తలు తప్పనిసరి

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి): దేశవ్యాప్తంగా రోజురోజుకు సరికొత్త రీతులలో సైబర్ నేర గాళ్లు ప్రజలను మోసగిస్తున్నా, జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా జిల్లా పోలీ సులు దానికి తగ్గట్టుగా ప్రజల లో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎ స్ తెలియజేశారు. ఈవారం జి ల్లా సైబర్ కార్యాలయానికి 11 ఫిర్యాదులు అందాయని తెలి యజేశారు. సైబర్ నేరానికి గు రైన వెంటనే ప్రజలు 1930 కి సంప్రదించాలి లేదా సైబర్ క్రై మ్ వెబ్సైట్ ద్వారా తమ ఫి ర్యాదులను నమోదు చేయాల ని, ఆర్థికపరమైన నష్టాలలో బాధితులు వెంటనే గ్రహించి ఫిర్యాదు చేసిన ఎడల పోగొట్టు కున్న డబ్బు బ్యాంకుల లో ఆ పి ఉంచే విధంగా చర్యలు జరు గుతాయని తెలిపారు. సైబర్ క్రైమ్ లో గోల్డెన్ హవర్ ముఖ్య మైనదని గంటలోపు ఫిర్యాదు చేసిన బాధితులకు పూర్తి న్యా యం జరిగే ఆస్కారం ఎక్కువ శాతం ఉన్నందున, మోసపో యినామని గ్రహించిన వెంటనే ఫిర్యాదులను త్వరగా నమో దు చేయాలని తెలిపారు. ప్రస్తు తం సమాజంలో ఏఐ ఆధారిత వీడియో కాల్స్ తో ప్రజలను మోసం చేసి డబ్బులను అడిగి ప్రయత్నాలు జరుగుతున్నాయ ని వాటిపట్ల అప్రమత్తంగా ఉం డాలని సూచించారు. అదేవి ధంగా సైబర్ నీడలలో ముఖ్యం గా డబ్బు అవసరం ఉన్నవాళ్ల కు సైబర్ నేరగాళ్లు లోన్ ఆశతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులను అందజేస్తామని మోసం చేసే ప్రయత్నాలు జరు గుతాయని తెలిపారు. నిరు ద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం డబ్బు చెల్లించాలి అంటూ మో సం చేసే ప్రయత్నాలు జరుగు తాయని తెలిపారు. ఆన్ లైన్ లో ఫేక్ కస్టమర్ కేర్ నెంబర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా మోసం చేసే ప్రయత్నాలు జ రుగుతాయన్నారు. వీటన్నింటి పట్ల అప్రమత్తతో ఉండడం శ్రే యస్కరమని ప్రజలకు సూచ నలు ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లా లో నమోదైన పలు సైబర్ నేరాల వివరాలు సైబర్ నేరాల పద్ధతులు. మావల పోలీస్ స్టే షన్ పరిధిలోని ఒక బాధితుడు దని లోన్ ఆప్ ద్వారా లోన్ వ చ్చిందని భక్తుడు కొంత డబ్బు చెల్లించాలని బాధితుని వద్ద నుండి 10,270 రూపాయలను మోసం చేసి తస్కరించడం జరి గిందని పేర్కొన్నారు. ఇంస్టా గ్రామ్ వద్ద తక్కువ సమయం లో ఎక్కువ డబ్బులు సంప్ర దించ వచ్చు అని స్టాక్ మార్కె ట్లో ఇన్వెస్ట్ చేయవచ్చు అని భాధిత నివాదం నుండి దాదా పు 9000 తిరస్కరించడం జరిగిందని అన్నారు. తలమ డుగు మండలానికి చెందిన ఒ క వ్యక్తికి తక్కువ ధరకే ఐఫోన్ ఆఫర్లో వస్తుందని ఫోన్ ద్వారా నమ్మబలికి అతని వద్ద నుండి 28 వేల రూపాయలను తస్క రించారు. ఆన్లైన్ లో టూరిజం పేరుతో డెల్ సౌత్ ట్రావెల్ ప్రై వేట్ లిమిటెడ్ అనే కంపెనీకి ఆదిలాబాద్ పట్టణానికి చెంది న బాధితుడు 75 వేల రూపా యలను చెల్లించ గా అది మో సం అని తేలి ఫిర్యాదు చేశారు.ఆన్లైన్ లో వాట్సప్ నందు ఫేక్ అప్లికేషన్లు ఉంటాయి, వాటి ప ట్ల అప్రమత్తతో ఉండాలని, వా టిని డౌన్లోడ్ చేసుకోవద్దని సూ చించారు.

# చేతికి వచ్చిన మొదటి గెల



కుంటాల,అక్టోబర్ 11(ప్రజా జ్యోతి): శనివారం రోజున నర్సాపూర్ గ్రామం మరియు నర్సాపూర్ మండలం లో తాజా మాజీ సర్పంచ్ అరుగుమీది రామ్ రెడ్డి గారు మరియు శంకర్ రెడ్డి గారి తోటలో మొదటిసారి ఆయిల్ పామ్ గెలలను కోయడం జరిగింది. కోసిన గెలలను దిలావర్పూర్ కొనుగోలు కేంద్రంకు తరలించడం జరిగింది. మొదటి దిగుబడి రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ప్రీ యునిక్ కంపెనీ భైంసా డివిజన్ ఏరియా మేనేజర్ సూర్యిదా ఆకాష్ మాట్లాడుతూ ఇతర రైతులు కూడ అయిల్ పామ్ ని సాగుచేసేందుకు ముందుకు వచ్చి ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని సూచించారు, ఈ కార్యక్రమం లో నర్సాపూర్ క్లస్టర్స్ అధికారి ఆముదరి శ్రీనివాస్ మరియు రైతులు పాల్గొన్నారు

# గురుకుల ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసిన యుటీఎఫ్ జిల్లా అధ్యక్షు రాలు వైద్య శాంతి కుమారి




**సిర్పూర్(టి) అక్టోబర్ 11, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని కాగజ్నగర్ మండలంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతి కుమారి ఆధ్వర్యంలో లో సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతి కుమారి మాట్లాడుతూ! రాష్ట్రం లోని గురుకులాల ఉపాధ్యాయు ల పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని అన్నారు.వేతనాలు లేక నెలలు గడుస్తున్నప్పటికీ జీతాలు రాక కుటుంబ పోషణ భారమై వారి జీవన స్థితిగతులు ఇబ్బంది కరంగా మారాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా అధికారులను ఉపాధ్యా యుల జీతాలు వెంటనే చెల్లిం చాలని డిమాండ్ చేశారు గురుకుల ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాల ని.. రెగ్యులర్ ఉపాధ్యాయులకు పారిటీ స్కేల్స్ మంజూరు చేయా లని,అదేవిధంగా వివిధ గురుకు లాలలో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్ టైం, అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులందరికీ 12 నెలల వేతనం మంజూరు చేస్తూ మిని మం టైం స్కేల్ వర్తింప చేయాలని రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా సెలవులు వర్తింప జేయాలని గురుకుల పాఠశాలల్లో ప్రత్యేక వార్డెన్లను నియమించా లని.బోధ నేతర పనుల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు.సోషల్ వెల్ఫేర్,ట్రైబల్ వెల్ఫేర్,బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల సమయసారనిలో వెం టనే మార్పు చేయాలని డిమాండ్ చేశారు.అన్ని గురుకులాలకు కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయా లని అన్నారు.2004 నుండి నియామకమైన ఉపాధ్యాయు లందరూ సిపిఎస్ విధానంలో ఉన్నారని తెలియజేశారు. సిపిఎస్ విధానం అంటే ఉద్యోగుల భవిష్యత్తును కార్పొరేట్లకు తాక ట్టు పెట్టడమే వెంటనే ప్రభుత్వం స్పందించి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరు ద్ధరించాలని అన్నారు.మరియు పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే చెల్లించాలని ఆగ్రహం వ్యక్తం చేశా రు.ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 317 బాధితులు అందరికీ న్యాయం చేయాలని.అదే విధంగా రెండు సంవత్సరాలు డిప్యూటే షన్ అనే పేరుతో ప్రభుత్వం దాట వేయడం సరి కాదని వారిని సొంత జిల్లాలకు పంపించాలని అన్నారు. విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్యం పెంచడానికి అన్ని ఉన్నత పాఠశాలలో పిఈటిలను నియామకం చేయడానికి ప్రభు త్వం పటిష్టంగా ఉంటూ సిద్ధప డిన విషయాన్ని యుటిఎఫ్ స్వాగతిస్తుంది.ఎస్జిటి పోస్టులను రద్దు చేయడం సరి అయింది కాదన్నారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో జిల్లా కార్యదర్శి రాజ్ కమలాకర్ రెడ్డి.మండల అధ్యక్షులు మహిపాల్, జిల్లా కమిటీ సభ్యులు మహేష్ తదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టాన్ని మారుమూల గ్రామ ప్రాంతా లలో ప్రజలకు తెలిసే విధంగా కృషిచేసి అవగాహన సదస్సు లు నిర్వహిస్తాం

**సమాచార హక్కు జాతీయ వారోత్సవాల సందర్భంగా యువకులతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న సమాచార హక్కు రక్షణ చట్టం-2005 జిల్లా ఉపాధ్య క్షులు జాడి ప్రవీణ్**



**సిర్పూర్ (టి): అక్టోబర్ 11, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని వాంకిడి మండలం కనర్ గాం, గ్రామంలో సమాచార హక్కు చట్టం జాతీయ వారోత్సవాల సందర్భంగా మారుమూల గిరిజన ప్రాంతంలో సమాచార హక్కు చట్టాన్ని విస్తృతంగా ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తామని మండల కేంద్రానికి చెందిన సమాచార హక్కు రక్షణ చట్టం-2005, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుజాడి ప్రవీణ్ తెలి పారు.వాంకిడి మండల కేంద్రం లోని కన్నర్గాం గ్రామంలో యువ కులతో కలిసి సమాచార హక్కు చట్ట జాతీయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ అద్భుతమైన ప్రయోజనాత్మకమైన చట్టాన్ని జిల్లాలోని అన్ని మండలాల్లోనీ మారుమూల గ్రామాలలో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తామని యువకులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ!సమాచారం పొందడం ప్రతి ఒక్కరి రాజ్యాం గబద్ధమైన హక్కు అని అన్నారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారీతనం పారదర్శకత సాధ్యమన్నారు. సమాచార హక్కు చట్ట బలో పేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అన్నారు.సహా చట్ట రక్షణకు,దరఖాస్తుదారుల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కల్యాణ్,భారత్ ,వికాస్ ,బాబూరావు, అనిరుద్ ,ప్రణీత్,వంశీ,చిన్న తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి థర్మల్ ప్లాంట్‌ను సందర్శించిన చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్

**జైపూర్, అక్టోబర్ 11: (ప్రజా జ్యోతి):** సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ను తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ నంద్ కుమార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్. చిరంజీవి, జనరల్ మేనేజర్ ఎం. నరసింహరావు లను పూలమొక్కతో స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానించారు.అనంతరం ఆయన 1%ఇ%800 మెగావాట్ మూడో యూనిట్ పవర్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించారు. సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు సమీక్షించి, పూర్తి స్థాయిలో సక్రమంగా నిర్వహించారని అభినందించారు. అనంతరం ఐదు మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌ను సందర్శించి, నిర్మాణం, నిర్వహణ, రక్షణ చర్యలను ప్రశంసించారు. "ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ అద్భుతంగా నిర్మించబడింది, భద్రతా ప్రమాణాలు కూడా ఎంతో మెరుగ్గా ఉన్నాయి అని పేర్కొన్నారు.ఈ సందర్శనలో డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ ఎ. రాజు,ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి, జిఎం ఎం. నరసింహారావు, ఏజీఎం(పిసిఎస్) చీఫ్(ఓ ఎం) మదన్ మోహన్, ఏజీఎం(సోలార్) ఎస్. శ్రీనివాస్, డిజిఎం(1%ఇ%800 మెగావాట్ కో-ఆర్డినేటర్) ఎం.వి. వేణుగోపాల్, బిహెచ్ఈఎల్ ఇంజనీర్లు మధు కిరణ్, సూర్య రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# యదేశ్చగా గుడుంబా అమ్మకాలు

- పిర్యాదు చేసినా స్పందించని అధికారయంత్రాంగం

**చెన్నూరు అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):** చెన్నూరు మండలంలో గుడుంబా యేరులై పారుతుంది. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత కొంతకాలంగా మండలంలోని ఆస్నాద్ గ్రామంలో గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ధనార్జనే ద్యేయంగా పలువురు అక్రమార్కులు గుట్టుచప్పుడు కాకుండా గుడుంబా తయారీ చేస్తూ, పల్లెల్లో విక్రయాలు నిర్వహిస్తూ పచ్చని కాపురాల్లో చిచ్చు రేపుతున్నారు. ఇటీవలే ఆస్నాద్ గ్రామంలో గుడుంబాకు అలవాటు పడిన ఓ వ్యక్తి మత్తులో తన భార్యపై తీవ్ర దాడికి పాల్పడగా, అతడి తీరుతో విసిగి వారి కుమార్తె అయిన వడ్లకొండ రమాదేవి గ్రామంలో గుడుంబా అమ్మకాలను ఎలాగైనా కట్టడి చేయాలనే లక్ష్యంగా గత కొంతకాలంగా సంబంధిత అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నా వారు స్పందించడం లేదని శనివారం రోజున విలేకరుల వద్ద ఆమె గోడు వెళ్ళబోసుకుంది. నాటుసారాయి ఉచ్చులో పడి తమలాంటి ఎన్నో కుటుంబాల్లో చిచ్చు రేగి పచ్చని కాపురాలు నాశనం అవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తుంది. గ్రామంలో విచ్చలవిడిగా బెల్టు దందాతో పాటు గుడుంబా అమ్మకాలు యదేశ్చగా సాగుతున్నప్పటికీ, వారిపై చర్యలు చేపట్టకుండా అధికారులకు మామూళ్ళ ఆశ చూపిస్తూ గ్రామంలోని పలువురు బడాబాబులు అడ్డుకుంటున్నారని, ఇప్పటికైనా మామూళ్ళ మత్తును వీడి ఆస్నాద్ గ్రామంలో నిషేధిత గుడుంబా అమ్మకాలను కట్టడి చేసి, తయారు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని యువతి రమాదేవి డిమాండ్ చేస్తుంది.



## నేడు దిందా గ్రామపోడు రైతులకు మద్దతుగా కౌటాల మండలకేంద్రంలో పత్రిక-ఎలక్ట్రానిక్. మీడియా సమావేశం...

సిర్పూర్ నియోజకవర్గం ప్రతి పక్ష నాయకుడు, ఎల్మలే మనోహర్ పటేల్...



**చింతల మానేపల్లి:అక్టోబర్ 12..(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతల మానేపల్లి మండలంలో ని దిందా గ్రామరైతులు గత 8నెలల నుండి పోడు భూములను, సాగు చేయకుండా అడ్డుకుంటున్నారని, ఫారెస్ట్ అధికారులు నానా ఇబ్బందులు పెడుతున్న ప్రజానిధులు, నాయకులు, అధికారులు, ప్రభుత్వం సమస్య పరిస్కారం చేయకుండా, కాలయాపన చేస్తూ, పట్టించుకోవడం లేదని, 2025అక్టోబర్ 12న పత్రిక మిత్రులు కౌటల మండలం లో దిందా పోడు రైతులకు మద్దతు గా ప్రెస్ మీట్ ఉంది. కౌటాల అరె సంక్షేమ సంఘ భవనం లో 11.30 సమయం న కలదు. కావున ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరు రాగలరని మనోహర్ పటేల ఎల్మలె సిర్పూర్ నియోజకవర్గం ప్రతిపక్ష నాయకుడు ఒకప్రకటనలో తెలిపారు..ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన గలరని పిలుపు నిచ్చారు.

## ఎన్.ఎస్.ఎస్ శిబిరంలో ఆరో రోజు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

**కాగజ్ నగర్ రూరల్: అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** ఈ రోజు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, కాగజ్ నగర్ ఆధ్వర్యంలో వేంపల్లి గ్రామంలో ఎన్.ఎస్.ఎస్ 7 రోజుల ప్రత్యేక శిబిరం లో భాగంగా 6వ రోజు లీగల్ అవగాహన, గ్యాస్ సిలిండర్ భద్రతపై అవగాహన, మరియు బాల్య వివాహేల నివారణపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ గుండారపు గణపతి, హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ తిలావత్ సిబ్బంది రమేష్, వెంకటేష్ మరియు జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బూర్ల మహేష్ పాల్గొని గ్రామస్థులకు మరియు విద్యార్థులకు ఆయా అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 40 ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.




## సమాచార హక్కు చట్టం పౌరుని ఆయుధం

సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా సూచనలు చేసిన కృష్ణ రాంటెంకి సమాచార హక్కు చట్టం రాష్ట్ర స్థాయి శిక్షకులు

**కాగజ్ నగర్ రూరల్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** సమాచార హక్కు చట్టం వారోత్సవాల సందర్భంగా ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర స్థాయి సమాచార హక్కు చట్టం శిక్షకులు కృష్ణ రాంటెంకి మాట్లాడుతూ, ఆర్.టి.ఐ అనేది ఒక సాధారణ పౌరుడికి కూడా ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, దుర్వినియోగాలు బయటపెట్టేందుకు శక్తివంతమైన ఆయుధం అని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి రూపాయి ప్రజల ధనమని, దానిపై ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకొని ఆర్.టి.ఐ ద్వారా ప్రశ్నించడం ప్రారంభిస్తే ప్రభుత్వ యంత్రాంగంలో పారదర్శకత, బాధ్యత పెరుగుతాయి అని చెప్పారు.

### ఆర్.టి.ఐ చట్టం ముఖ్య ఉద్దేశ్యం

ప్రభుత్వ పనితీరు పారదర్శకంగా ఉండేలా చేయడం ప్రజా ధన వినియోగంపై పౌరుల పర్యవేక్షణకు అవకాశం ఇవ్వడం అవినీతి తగ్గించి బాధ్యతాయుత పాలనను ప్రోత్సహించడం, గ్రామ పంచాయతీ స్థాయిలో ఆర్.టి.ఐ వినియోగం కృష్ణ రాంటెంకి వివరించినట్లు గ్రామ పంచాయతీ స్థాయిలో జరిగే అభివృద్ధి పనులు, ఖర్చులు, టెండర్లు, అనుమతులు, నిధుల వినియోగం వంటి అంశాలపై ప్రతి గ్రామస్థుడు ఆర్.టి.ఐ ద్వారా సమాచారం అడిగి తెలుసుకోవచ్చు.

### దరఖాస్తు విధానం:

1. సాధారణ తెల్ల కాగితంపై దరఖాస్తు రాయాలి (తెలుగులో రాయొచ్చు).
2. గ్రామ పంచాయతీ పౌర సమాచార అధికారి లేదా సహాయక సమాచార అధికారికి అందించాలి.



3. గ్రామ స్థాయిలో దరఖాస్తు రుసుము ఉచితం (తెల్లకార్డుదారులకు), మండల స్థాయిలో రూ.5, జిల్లా స్థాయిలో రూ.10 మాత్రమే.
4. 30 రోజుల్లోగా సమాచారం అందకపోతే అప్పీల్ చేయడానికి హక్కు ఉంది.

### పౌరుని హక్కులు

అడిగిన ఫైళ్లు, ఖర్చు వివరాలు, ప్రభుత్వ పథకాల అమలు పత్రాలు చూడగల హక్కు. సంబంధిత అధికారుల నుండి లిఖిత పూర్వక సమాధానం పొందే హక్కు. సమాచారం ఇవ్వకపోతే జిల్లా/రాష్ట్ర సమాచార కమిషన్ వద్ద అప్పీల్ చేసుకునే అవకాశం. గ్రామ స్థాయి అధికారుల బాధ్యత, పంచాయతీ కార్యాలయంలో సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల వివరాలు బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలి. ప్రజలకు సులభంగా దరఖాస్తు చేసే అవకాశం కల్పించాలి.

**ప్రజల ప్రశ్నలను సమయానుకూలంగా పరిష్కరించాలి.**

### ప్రజలకు సూచనలు

కృష్ణ రాంటెంకి పిలుపునిస్తూ, గ్రామాభివృద్ధి మీ చేతుల్లో ఉంది. మీ గ్రామంలో జరిగే ప్రతి ప్రభుత్వ పనిపై ప్రశ్నించండి. సమాచారం అడగండి. అవినీతి, ఆలస్యం, దుర్వినియోగం కనిపిస్తే ఆర్.టి.ఐతో సాక్ష్యాలు సేకరించండి. అదే నిజమైన ప్రజాస్వామ్యం. సంక్షిప్తంగా ఆర్.టి.ఐ చట్టం ప్రయోజనాలు అవినీతికి అడ్డుకట్ట పారదర్శక పాలన ప్రజలకు జవాబుదారీతనం ప్రభుత్వంపై విశ్వాసం పెంపొందించడం అని వారు తెలిపారు.

## ఆదివాసీల ఉద్యమం కి బయ పడే ఆదివాసి నేతల టార్గెట్



నిర్బంధం తో ఉద్యమాలను అణచలేరు

తుడుందెబ్బ రాష్ట్ర ఉప అధ్యక్షులు ఆడ జంగు

**కాసిపేట అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** డా.అరుణ్ కుమార్ ది 20 ఏళ్ల ఆదివాసి ఉద్యమ చరిత్ర ప్రతి గూడెం లో అరుణ్ అన్న కి మద్దతుగా ఆదివాసి ప్రజానికం విద్యార్థులు ఉన్నారు అని అరుణ్ అన్న నీ టచ్ చేస్తే అగ్గి రాజుకుంటుంది అని తుడుందెబ్బ రాష్ట్ర ఉప అధ్యక్షులు ఆడ జంగు అన్నారు మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ లో శనివారం తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు డా.మైపతి అరుణ్ కుమార్ పై డీజీపీ కార్యాలయంలో పెట్టిన కేసును ఖండిస్తూ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడ జంగు మాట్లాడుతూ లంబాడి వర్సెస్ ఆదివాసి ఉద్యమంలో ఉద్యమ పరంగా చరిత్ర పరంగా రాజ్యాంగపరంగా ఆదివాసీ నేతలను ఎదుర్కోలేకనే లంబాడీలు అక్రమ కేసులు పేరిట ఆదివాసీ నేతలను టార్గెట్ చేస్తూ ఉద్యమం నీ అణచాలని చూస్తున్నారు అని అన్నారు రాష్ట్ర డిజిపి కి పిర్యాదు చేసినంత మాత్రాన ఆదివాసీల ఉద్యమం ఆగదు అని తేల్చి చెప్పారు 20 ఏళ్లలో తెలంగాణ లోనీ ప్రతి ఆదివాసి గూడెం లో డా.అరుణ్ కుమార్ అటు ఉద్యమం లో ఇటు పరిశోధన లో కాలీ నడకన తిరిగిన సందర్భాలు ఉన్నాయని అన్నారు అయిన వెనుక పెద్ద ఆదివాసీ విద్యార్థి శక్తి ఉద్యోగ శక్తి మహిళా శక్తి చివరకు తుడుందెబ్బ అనే ఉద్యమ శక్తి ఉన్నదని మర్చిపోయి నిర్బంధించాలని చూస్తే ఊరుకునేది లేదు అని అన్నారు ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా గౌరవ అధ్యక్షులు పెంద్రం హనుమంతు ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీడం రమేష్ తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి కనకరాజు ఉపాధ్యక్షుడు కనక గోవర్ధన్ ఆత్రం మహేష్ కులం సేవా సంఘం జిల్లా అధ్యక్షులు ఆదివాసి నాయకులు పాల్గొన్నారు

# సామాన్యులకు సమాచార హక్కు చట్టం అమలు కోసం రెండు తెలుగు రాష్ట్రాలో ప్రజల్లో అవగాహన,చైతన్యం విస్తృత స్థాయి కృషి

- సామాన్యుని బలహీనవర్గాల వజ్రాయుధం సమాచార హక్కు చట్టం అందరికీ ఆమోదయోగ్యమైన చట్టం అవినీతిని వెలికితీసే చట్టం అత్యంత అద్భుతమైన చట్టం సమాచార హక్కు చట్టం
- పబ్లిక్ ఫోరం తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు తెలుగు రాష్ట్రాల క్రియాశీలక ఉద్యమ కార్యకర్త బొడ్డేడ జగ్గఅప్పారావు

**సిర్పూర్ (టి): అక్టోబర్ 11, ప్రజా జ్యోతి న్యూస్:** తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు క్రియాశీలక ఉద్యమ కార్యకర్త బొడ్డేడ జగ్గ ప్పారావు(జగన్) ఒక ప్రకటన విడుదల చేసిన అనంతరం సమాచార హక్కుచట్టం జాతీయ వారోత్సవాల సందర్భంగాప్రజా జ్యోతి ప్రతినిధి కబీర్ అహ్మద్ తో మాట్లాడుతూ! సామాన్య ప్రజలకు సమాచార హక్కు చట్టం అమలు కొరకు రెండు తెలుగు రాష్ట్రాలలో చైతన్యం కోసం విస్తృతస్థాయి కృషి చేస్తూ అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ చట్టం బలహీన వర్గాలకు వజ్రాయుధం అని అన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన చట్టం అవినీతిని వెలికితీసే చట్టం సమాచార హక్కు చట్టం అన్నారు. ఈ సమాచార హక్కు చట్టం అత్యంత అద్భుతమైన చట్టం అన్నారు.




**నేటి సమాజంలో రోజు రోజుకు**

పెరిగిపోతున్న ఆర్థిక అసమా నతలు లేనివాడు లేకుండా పోవడం, ఉన్నవాడు మరింతగా అంతకంతకు అందనంత ఎత్తుకు పెరిగిపోవడం వంటి ఆర్థిక అస మానతలు ఒక ఎత్తైతే,పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు అందకుండా ప్రజలకు కల్పించా ల్సిన మౌళిక సదుపాయాలు కల్పించకుండా వివక్షత చూపు తుండడం మరొక ఎత్తని ఇలా ఎత్తులకు, పై ఎత్తులు వేస్తూ కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు వారి చుట్టు ప్రజలను తిప్పించుకోవడం, కొంతమంది అధికారులు కూడా ఇదే వైఖరితో ప్రభుత్వ కార్యాలయాల చుట్టు ప్రజలను పదే పదే తిప్పించు కుంటూ కూడా వారి సమస్యలను గాలికి వదిలేస్తూ నిర్లక్ష్యం ప్రదర్శి స్తున్న పలితంగా వారి పరిస్థితి ప్రజల పరిస్థితి మరింత దయ నీయంగా దుర్భర పరిస్థితులలో జీవితాన్ని సాగిస్తూ,కొనసాగిస్తున్న సామాన్య జనం కోసం (ప్రజల కోసం) 2005 లో వచ్చిన మహా అద్భుత చట్టం సమాచార హక్కు చట్టమని, సామాన్య జనానికి ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందకుండా వారి పట్ల వివక్షత చూపుతున్న నేతలు,అధికారు లను కట్టడి చేసే చట్టం వారి ఎత్తులను చిత్తు చేస్తూ, పాలకు లు,అధికారులు లోపభూయి ష్టంగా, నిబంధనలకు విరుద్ధంగా సాగించే పరిపాలనను వెలుగు లోకి తెచ్చే చట్టం సమాచార హక్కు చట్టమని,ఇంతటి విశిష్ట తను,ప్రాముఖ్యతను సంతరించు కున్న ఈ చట్టం భారతదేశంలోనే చట్టాలలో కెల్లా అత్యద్భుతమైన చట్టం సమాచార హక్కు చట్ట మని, ఈ చట్టం భారతదేశం లోనే నెం వన్ చట్టంగా నిలుస్తుందని సమాచార హక్కుచట్టం కార్యకర్త సామాన్యుడు బొడ్డేడ జగ్గ అప్పారావు పేర్కొన్నారు.

ఈ చట్టం భారతదేశంలో 200ఈ అక్టోబరు 12న అమలులోకి వచ్చిందన్నారు. ఈ చట్టం మొట్టమొదటిసారిగా స్వీడన్ దేశంలో 1776లో అమలులోకి వచ్చిందని తెలిపారు.అమెరికా లో 1966లో, ఫ్రాన్స్ 1993లో, ఇంగ్లాండులో 2000లో, ఆస్ట్రేలి యా, దక్షిణాఫ్రికాలో 2002 సంవత్సరం నుంచి సమాచార చట్టం ఉందన్నారు. సమాచార హక్కు చట్టంతో గాడి తప్పుతున్న పరిపాలనను గాడిలో పెట్టవచ్చు నని. పరిపాలనలో పరిపక్వతను తీసుకురావచ్చునని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకోవచ్చునని, ఆ పథకాలు ఏ విధంగా అనులుపుతున్నాయి. అనేది తెలుసుకోవచ్చునని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందుతున్నాయా? లేదా పేద ప్రజల పేరు చెప్పి అనర్హులు ప్రభుత్వ పథకాలు పొందుతు న్నారా?అనేది తెలుసుకోవచ్చు నని తెలిపారు. అభివృద్ధిలో వెనుకబడిన గిరిజనుల కోసం గిరిజన సంక్షేమం కోసం వెచ్చి స్తున్న నిధులు వివరాలను తెలుసుకోవచ్చునన్నారు. ప్రతి పౌరుడు ప్రభుత్వ కార్యాలయా లను తనిఖీ చేయవచ్చునని, గ్రామ పంచాయితీ కార్యాలయం, మండల అభివృద్ధి కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం. పోలీసు స్టేషన్,కలెక్టర్ కార్యాలయం, రాష్ట్రపతి కార్యాలయం మొదల గు ఏ ప్రభుత్వ కార్యాలయంనైనా తనిఖీ చేసే అధికారం ప్రజలకు ఉందన్నారు.

# ఘనంగా బులాయి సంబరాలు...

**వాంకిడి, అక్టోబర్11( ప్రజా జ్యోతి ):** వాంకిడి మండల కేంద్రంలోని కేబీనగర్లో గత తొమ్మిది రోజుల నుండి ఘనంగా నిర్వహిస్తున్న బులాయ్ సంబరాలను ఆడపడుచులు ఘనంగా నిర్వహించుకున్నారు, చివరి రోజేనా శనివారం రోజు వాంకిని మండల యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి, ఘనంగా బులయి సంబరాలు చేయించుకున్నారు. తదనంతరం మహిళలు స్థానిక వాగులో బులాయిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుడిసెల శంకర్,, సునర్కర్ శివాజీ, కొయ్యల జీవన్, కొయ్యల అన్నారావ్, ఉప్రే సాగర్, జాడే శంకర్, తదితరులు పాల్గొన్నారు.





# ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ సంతకాల సేకరణ

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):** ఏఐసీసీ రాహుల్ గాంధీ పిలుపు మేరకు శనివారం రామకృష్ణాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకం చేసి, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఓటు చోరీ చేయడమంటే దేశ పౌరుల హక్కులను దొంగలిస్తూ ప్రజాస్వామ్యని మోసం చేయడమే అన్నారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తుందని, బెంగళూరులోని మహాదేవపురం నియోజకవర్గంలో ఓటు చోరీ జరిగిందని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఆధారాలతో సహా నిరూపించారని గుర్తు చేశారు. బీహార్లో ఎస్ఐఆర్ తీసుకువచ్చి ప్రజల ఓట్లను తీసేసి రాబోయే ఎలక్షన్ లో ఓటు చోరీకి ముందుగానే పథకం చేశారని అన్నారు. అనంతరం స్థానిక వార్డ్ ప్రజల సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా అధికారులకు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, జిల్లా అధికార ప్రతినిధి వొడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం కల, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, మహంకాళి శ్రీనివాస్, మెట్ట సుధాకర్, పుల్లూరి కళ్యాణ్, గోపు రాజం, మహిళ నాయకురాళ్ళు దీప, శారదా, పుష్ప, సునీత, రాజేశ్వరి, వార్డ్ ఇంచార్జిలు, మహిళలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా పాలనఅధికారి,సమీ కృత కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 13వ తేదీ నుండి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం కొనసాగింపు

- ప్రజా సమస్యల ఫిర్యాదులో భాగంగా సోమవారం జిల్లా ప్రజలకు ప్రజావాణి ఉంటుం దని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు



**సిర్పూర్ (టి):అక్టోబర్ 10, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో ఈనెల 13వ తేదీ నుండి ప్రజావాణి కార్యక్రమం కొనసాగి స్తామని ప్రజా సమస్యల ఫిర్యాదు లో భాగంగా ప్రజలు కలెక్టర్ కార్యా లయానికి చేరుకొని ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనవచ్చు అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే అన్నా రు.ఈ ప్రజావాణి కార్యక్రమం 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేశామని ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 13వ తేదీ నుండి యధావిధిగా కొనసాగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని, అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# రాబిన్ ఫుడ్ ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ సహకారంతో జిల్లెడ, మురళి గూడ గ్రామాల్లో పోలీ సులు మీకోసం లో భాగంగా పేట్ ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర స రుకులు పంపిణీ

✦ ప్రజలకు సహాయం చేయడాని కి ఎల్లప్పుడూ తోడుగా ఉంటాం రూలర్ సీఐ కుమారస్వామి

**సిర్పూర్ (టి): అక్టోబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని పెంచికల్పేట్ మండలం రాష్ట్రానికి సరిహద్దులో ఉన్న మహారాష్ట్ర మారుమూల గిరిజన గ్రామాలు జిల్లెడు, మురళి, లో మీకోసం లో భాగంగా రాబిన్ వుడ్ ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ సహకారంతో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు కాగజ్నగర్ డిఎస్పి వహీదోద్దీన్, సిఐ కుమారస్వామి ఆధ్వర్యంలో జిల్లెడు మురళి కూడా గ్రామాలను సందర్శించిన అనంతరం పోలీ సులు మీకోసం లో కార్యక్రమంలో భాగంగా వరద బాధిత గ్రామాల లో నివసిస్తున్న 300 మంది ఆది వాసి కుటుంబాలను నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాగజ్నగర్ రూలర్ సీఐ కుమారస్వామి మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల ప్రజల కు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండ గా,అందుబాటులో ఉంటుందని అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో నివసించే ఆదివాసు లకు విద్య వైద్యం రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే పోలీస్ శాఖ లక్ష్యంగా పనిచేస్తుం దని అన్నారు.అందులో భాగంగా నే జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవలసి ఉందని అన్నారు ఆదివాసి ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిఅన్నారు. వర్షాకాలం సందర్భంగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని డెంగు,మలేరియా,టైఫా యిడ్, చికెన్గున్యా, లాంటి వ్యాధు ల భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చించారు.అభివృ ద్ధి నిరోధికులైన నిషేధిత మావోయి స్టులకు ఎవరు సహకరించవద్దని అన్నారు.ప్రత్యక్షంగా గాని పరోక్షం గా గాని మావోయిస్టులకు సహక రించినట్లయితే అట్టి వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుం టామని అన్నారు.ఈ కార్యక్రమం లో పెంచికల్పేట్ ఎస్సై అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# నమ్మదగిన సమాచారం మేరకు తలోడి గ్రామంలోని ఓ రహస్య ప్రదేశంలోని పేకాట స్థావరంపై దాడి చేసిన కౌటాల పోలీసులు

✦ ఏడుగురిని పట్టుకొని వారి వద్ద నుండి 6,700 నగదుతో పాటు పేకాటకార్డులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**సిర్పూర్(టి) అక్టోబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని కౌటాల మండల కేంద్రం తాలోడి గ్రామంలోని ఓట్ కార్డ్స్ ఓపెన్ ప్రదేశంలో నమ్మదగిన సమా చారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసిన కౌటాల పోలీసులు దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులుపరమర్ ప్రకాశ్ (తండ్రి పేరు: మోథీలాల్, తాళోడి గ్రామ నివాసి) శంకర్ కాంబ్లే (తండ్రి పేరు: రావుజీ, తాళోడిగ్రామనివాసి)పాటబోయిన శంకర్ (తండ్రి పేరు: చంద్రయ్య, (తాళోడి గ్రామం)ఎల్ములే సంతోష్ (కౌటాల)మద్దెల రమేష్ (తండ్రి పేరు: రాజమల్లు, (తాళోడి గ్రామం)వేములవాడ సత్తయ్య (తండ్రి పేరు: నాగయ్య, (తాళోడి గ్రామం)దుర్గం అశోక్ (తండ్రి పేరు: బుద్దాజీ, (తాళోడి గ్రామం) తను పట్టుకొని వారి వద్ద నుండి 6,700 పాలతో పాటు పేకాటకార్డులు స్వాధీనం చేసుకున్నామని అన్నారు వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కౌటాల పోలీసులు తెలిపారు. అనంతరం పోలీసులు మాట్లా డుతూ! పేకాట, జూదం లేదా గ్యాంబ్లింగ్ ఆటలు చట్టవ్యతి రేకమైన కార్యకలాపాల్లో పాల్గొ నడం నేరం.ఈ విధమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వ హించినట్లయితే కఠిన చట్టం చర్యలు తీసుకోవడం జరుగు తుందని అన్నారు.ఇలాంటి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి కేసుల పాల జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎవరికైనా ఇలాంటి సమాచారం తెలిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావా లని తెలిపిన వారి సమాచారాన్ని బహిర్గతంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.సమా చారం ఇవ్వవలసిన చరవాణి నెంబర్:8712670543, ప్రజల సహకారంతోనే ఇలాంటి నేరాల ను అరికట్టవచ్చని చట్టాలను గౌరవించి శాంతిభద్రతలను కాపాడాలని పోలీసులను సహకరించాలని పోలీసులు తెలిపారు.





# మార్క్ చూపించిన డబ్బా గ్రామకార్యదర్శి కృష్ణ యాదవ్

✦ కృతజ్ఞతలు తెలిపిన డబ్బా గ్రామపంచాయితీ ప్రజలు...

**చింతల మానేపల్లి:అక్టోబర్ 11,(ప్రజా జ్యోతి)న్యూస్:** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామపంచాయితీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి,సామాన్యులకు అందుబాటులో ఉండి తన కార్య వృత్తిలో, ఎన్నో సేవలందించి మార్క్ చూపించి నేటితో,సంవత్సర కాలం పూర్తిచేసుకుని గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందిన డబ్బా గ్రామపంచాయితీ కార్యదర్శి కృష్ణ యాదవ్ కు, గ్రామపంచాయితీ ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విధులను సక్రమంగా సరైన పద్దతిలో సజావుగా న్యాయంగా నిర్వహించినందుకు ప్రజలు హర్ష్యం వ్యక్తం చేశారు. సంవత్సర కాలంలోనే ఇలాంటి గొప్ప పేరు పొందిన మొదటి వ్యక్తిగా కృష్ణ యాదవ్ ను కొనియాడారు. భవిష్యత్తులో ఇంకా చాలా సంవత్సరాలు డబ్బా గ్రామపంచాయితీలోనే విధులు నిర్వహించి, గ్రామ పంచాయితీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలనీ కోరుతున్నారు.ఈ కార్యక్రమం లో యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

# ఘనంగా తాటి నగర్ గ్రామం లో సమాచార హక్కు చట్టం వారోత్సవాలు...

✦ శరత్ చంద్ర ఆర్టీఐ యాక్టివిటీ ఆధ్వర్యంలో.......

**కౌటాల:అక్టోబర్ 11,(ప్రజా జ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం టాటి నగర్ గ్రామంలో దుర్గం శరత్ చంద్ర ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం వారోత్సవాలు ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా దుర్గం శరత్ చంద్ర మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ఆర్టిఐ ద్వారా మీ భూమి సమస్యలపై గ్రామపంచాయతీలో వచ్చిన నిధులపై మీ ప్రతి ఒక్క సమస్యపై సాధారణమైన వ్యక్తులు అందరూ భగవంతుడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కల్పించిన భారత రాజ్యాంగంలోని సహా చట్టం ద్వారానే ఆర్టిఐ దరఖాస్తులు పెట్టి మీకు కావాల్సిన సమాచారాన్ని పొందవచ్చు (పిఐఒ) అధికారి తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారులపై సెక్షన్ (19)(1) ప్రకారం ఒకటవ అప్పిల్ పెట్టుకోవచ్చు ఆ సంబంధిత అధికారి స్పందించకపోతే కోర్టులో కూడా వెళ్లి మీకు కావాల్సిన పూర్తి సమాచారాన్ని కావాలని కోర్టులో కేసు పెట్టుకోవచ్చు సెక్షన్ (6)(2) ప్రకారం ఆర్టీఐ దరఖాస్తుదారుడు సమాచారం ఎందుకు కోరుతున్నారో ఏ అధికారులకు కారణాలు చెప్పనక్కర్లేదు సెక్షన్ (4)(1)(సి)(డి) ప్రకారం ఆ సంబంధిత అధికారులు తీసుకున్న సొంత నిర్ణయాలకు కారణాలు చెప్పాల్సిందే ఆర్టిఐ చట్టాలపై అవగాహన తెచ్చుకొని ప్రతి ఒక్కరు మీకున్న సమస్యలపై దరఖాస్తులు పెట్టుకోండి అని తెలియజేసిన దుర్గం శరత్ చంద్ర ఈ కార్యక్రమంలో కామ్రే విలాస్ నారాయణ్ సుధాకర్ వాగాడె హరిదాసు పాల్గొన్నారు





# ఓట్ చోరీతోనే అధికారంలోకి వచ్చిన బిజెపి

- ఏఐసిసి కార్యవర్గ సభ్యుడు,టి పిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేష్ జాదవ్
- గుడిహత్నూర్ లో ఓట్ చోరీ సంతకాల సేకరణ

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి):** కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అనేక అక్రమాలకు పాల్ప డి అధికారంలోకి వచ్చిందని, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి అ నుకూలంగా ఉన్న ప్రాంతాల్లో ఓట్లను గల్లంతు చేసి దొడ్డిదారి న అధికారం చేపట్టుతోందని ఏఐసీసీ కార్యవర్గ సభ్యుడు టి పీసీసీ ప్రధాన కార్యదర్శి డా క్టర్ నరేష్ జాదవ్ ఆరోపించారు. దొడ్డిదారిన అధికారంలోకి వ చ్చిన బిజెపి అక్రమాలను కాం గ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ బట్టబయలు చేశారని, ఆధారాలను కూడా వెలుగు లోకి తెచ్చారని పేర్కొన్నారు. ప్రతి పౌరుడికి బిజెపి అక్రమాల ను వివరించడం కోసం సంతకా ల సేకరణ కార్యక్రమాన్ని ప్రారం భించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. శనివారం ఆదిలా బాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం కేంద్రంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, దేశ ప్రతిపక్ష నాయకుడు భావి ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశా లతో తెలంగాణ ఏఐసిసి ఇం చార్జ్ మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల పిలుపుతో దేశంలో సం చలనం సృష్టించిన ఓట్ చోరీ అంశాన్ని ప్రజల్లో తీసుకెళ్లాలని ఉద్దేశంతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఏఐసీసీ సభ్య లు, టి పిసిసి ప్రధాన కార్యదర్శి డా నరేష్ జాదవ్ ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలో ఇంటింటా వెళ్లి బిజె పి అక్రమాలను వివరిస్తూ సం తకాల సేకరణ చేశారు. ఓటు చోరీ గురించి క్లుప్తంగా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు మల్యాల కరుణాకర్, జిల్లా కార్యదర్శి ఆసిఫ్, మాజీ మా ర్కెట్ కమిటీ చైర్మన్. వైస్ ఛైర్మ న్ ఆడే షీలా,నాగనాథ్ మాజీ సర్పంచ్ లు బాలాజి పటేల్, తొడసం దౌలత్ రావు, సిడం లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ అంక తి రవి, మండల కార్యదర్శి రా జు పవార్, మహేందర్ ఎక్నా థ్ పటేల్, దొమ్మటి సురేష్, రా మదాసు, విష్ణు పోలే , రామా రావ్ పటేల్, ముస్తఫా, నాందే వ్, ఆడే సునీల్, రాథోడ్ రమే ష్, నరేందర్ రెడ్డి, రాంకిషన్, లక్ష్మణ్ , శంకర్,ప్రకాష్ ,గణేష్ రాథోడ్ శ్రీకర్ కాంగ్రెస్ కార్యక ర్తలు పాల్గొన్నారు.

# ఖానాపూర్ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

- గృహప్రవేశానికి వస్తానన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) :** నిరుపేద బడుగు బలహీన వర్గాలకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఖానాపూర్ పట్టణంలో ఎమ్మెల్యే బొజ్జపటేల్ శనివారం పలు వాడల్లో సుడిగాలి పర్యటనలు చేసి



పరిశీలించారు ఈ సందర్భంగా ఓచోట తను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఇందిరమ్మ ఇంటి పనులను పరిశీలించారు. ఆ ఇంటి కుటుంబ సభ్యులతో మాట్లాడి, నిర్మాణ పనుల ఓడు దోడుడుగుల సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు సకాలం లో బిల్లులు వచ్చే విదంగా చర్యలు తీసుకుంటామని గూడు లేని పేదల కు తన చేతులతో ప్రారంభించిన ఇల్లు వేగంగా పూర్తి అయ్యే దశ వరకు చేరడం చూసి చాలా సంతోషంగా ఉందని గృహ ప్రవేశానికి వస్తానని చెప్పారు ఈ సందర్భంగా వృద్ధురాలైన మహిళ ఎమ్మెల్యే ని కలిసి ఇద్దరు కుతుర్లకి మీ వలన ఇల్లు వచ్చిందని కృతజ్ఞతలు తెలుపుతూ ఆప్యాయంగా మీరు నా కొడుకు లాగా మమ్మల్ని అదుకున్నారంటూ భావోద్వేగానికి లోనయ్యింది గృహప్రవేశానికి వస్తాననటంతో సంతోషం వ్యక్తం చేసింది

# రాజకీయలకు అతీతంగా ప్రభు త్వ ఫలాలు పేదలకు అందాలి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్




**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్, 11 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఫలాలు నిరుపేదలకు అందలాంటే రాజకీయాలకు అ తీతంగా పనులు జరగాలని ఎ మ్మెల్యే పాయల్ శంకర్ అన్నా రు. నిరుపేదల సొంతింటి కల లు సహకారం చేసేలా చేపడు తున్న ఇండ్ల నిర్మాణం కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనివారం బో రజ్ మండలంలోని పూసాయి, మాండగడ గ్రామాలలో ఇంది రమ్మ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అంజూరైన ఇం డ్లకు స్థానిక నాయకులు, లబ్ధి దారులతో కలిసి ఎమ్మెల్యే భూ మి పూజ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మా ట్లాడుతూ ప్రధానమంత్రి నరేం ద్ర మోడీ నేతృత్వంలో ఇండ్లు లేని, నిరుపేదలు ఎవ్వరు ఉం డ కూడదని, సదుద్దేశంతో ఇ ప్పటికే 4 కోట్ల 80 లక్షల ఇంటి నిర్మాణాలు చేపట్టడం జరిగిం దని, ఈ సంవత్సరం మరో 2 కోట్ల 40 లక్షల ఇంటి నిర్మాణ కార్యక్రమం జరుగుతోందన్నా రు. పేదల సొంతింటి కలను సహకారం చేసేలా భూమి పూ జ చేసిన ఇండ్లకు అధికారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజె పి నాయకులు, అశోక్ రెడ్డి, ర మేష్, గంగాధర్, సంజు, గణేష్ శ్రీనివాస్ అధికారులు, లబ్ధిదా రులు పాల్గొన్నారు.

# భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యా యమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై దాడి అమానుషం




**ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి) :** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యా యమూర్తి జస్టిస్ బీ.ఆర్ గవా యిపై దాడి అమానుషణమని, ఈ దాడి న్యాయవ్యవస్థ మీద, రాజ్యాంగ స్ఫూర్తి మీదచేయడ మే నని ఎమ్మార్పీఎస్ జిల్లా అ ధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాది గ అన్నారు. చీఫ్ జస్టిస్ బీ.ఆర్ మీద జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎమ్మా ర్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్ లో (ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షు లు,ఏ జిల్లా విజిలెన్స్ మాని టరింగ్ కమిటీ సభ్యులు మల్లే ష్ మాదిగ అధ్యక్షతన ఎమ్మా ర్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశా న్ని ఉద్దేశించి మల్లేష్ మాట్లా డుతూ భారత సుప్రీంకోర్టు ప్ర ధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయి మీద సుప్రీం కో ర్టులో విచారణ జరుగుతున్న సందర్భంగా దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద, ప్రజా స్వామ్య విలువల మీద దాడి చేయడమేనని అన్నారు. ఈ ఘటనను సుప్రీంకోర్టు సుమో టోగా తీసుకొని అడ్వకేట్ రాకే ష్ కిషోర్ ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, ఇ టువంటి సంఘటనలు భవి ష్యత్తులో జరగకుండా పునరా వృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా రు. ఒక దళితుడు సుప్రీంకోర్టు సిజెఐ అయినందుకు ఓర్వలేని కొన్ని దుర్మార్గపు శక్తులు, న్యా యం పట్ల స్పష్టత కల్గి ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్ల డించిన ఒక దళితుడు సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ గా ఉండడం ఓర్వలేని ఆధిపత్య శక్తులు చే స్తున్న దాడిగా పేర్కొన్నారు. అ త్యున్నతమైన స్థానంలో కూ ర్చున్న కూడా మా ఆత్మగౌరవం మీద చేస్తున్న దాడిగా భావిస్తు న్నామని అన్నారు. ఢిల్లీ పోలీస్ యంత్రాంగం వెంటనే అరెస్టు చే సి కుట్ర చేసిన (శక్తులు) వారిపై చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేస్తున్నాం అన్నారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జ స్టిస్ గవాయి ఫై దాడికి నిరస నగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 13న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్లజెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 17న జిల్లా వ్యాప్తంగా అన్ని తహసిల్దార్ కార్యాలయాల ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహించి అనంతరం తాసిల్దారులకు వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 22న హైదరాబాదులో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించ డం జరుగుతుందని, ఈ ప్రద ర్శనకు ఆదిలాబాద్ జిల్లా నుం డి పెద్ద సంఖ్యలో తరలి వెళ్తా మని ఆయన పేర్కొన్నారు. ఎ మ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరు గే ఈ నిరసన కార్యక్రమాల్లో ప్ర జాస్వామ్యా వాదులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, రాజ్యాం గాన్ని గౌరవించే ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తి కలిగిన వా రు, కుల మతాల కతీతంగా భాగస్వాములు కావాలని పి లుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్పి రా ష్ట్ర సీనియర్ నాయకులు కాం బ్లే బాలాజీ మాదిగ, ఏం ఈ ఎ ఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సం దూరీ వినయ్ సాగర్, ఆరేపల్లి గణేష్ మాదిగ, జిల్లా నాయకు లు రూరల్ మండలం ఇంచార్జ్ కడదారపు భూమన్న మాదిగ, తరుడి శంకర్ మాదిగ, తాళ్ల పె ల్లి పోచన్న మాదిగ, బిక్కిదేవి దాస్ మాదిగ, అగ్గిమల్ల రాకేష్ మాదిగ, శ్రీను నవీన్ ప్రవీణ్ త దితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను రై తులు సద్వినియోగం చేసుకోవాలి



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి):** రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న అనేక సంక్షే మ, అభివృద్ధి పథకాలను రై తులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆదిలా బాద్ పార్లమెంట్ సభ్యులు గో డం నగేష్ పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ లోని కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రధాన మంత్రి నరేం ద్ర మోడీ చేతుల మీదుగా జా తికి అంకితం చేస్తున్న వివిధ ప్రాజెక్టుల శంకుస్థాపన కార్య క్రమాన్నిపార్లమెంట్ సభ్యులు గొడం నగేష్, ఆదిలాబాద్ శా సనసభ్యులు పాయల్ శంకర్, శాస్త్రవేత్తలు, అధికారులు రై తులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో డా. ఎ న్. రామ గోపాల వర్మ, ప్రోగ్రాం కోఆర్డినేట ర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, జిల్లా మార్కెటిం గ్ అధికారి గజానంద్, జిల్లా ఉ ద్యాన అధికారి నర్సయ్య ,కృషి విజ్ఞాన కేంద్రం ఆదిలాబాద్ శా స్త్రవేత్తలు డా. రఘువీర్, డా. ఎం. సురేశ్, డా. జి. శివ చర ణ్, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగా న్ని రైతులతో కలిసి వీ క్షించా రు. అనంతరం రైతులను ఉద్దే శించి పార్లమెంటు సభ్యులు గోడం నగేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి నుంచి రైతుల సంక్షేమం కోసం అనేక నూతన పథకాలు ప్రవేశ పెడుతోందని అన్నారు. రైతులకు సబ్సిడీ పై విత్తనాలు ఎరువులు, సరఫరా చేస్తూనే పనిముట్లను కూడా సరఫరా చేస్తోందని ముఖ్యంగా రైతులు విద్యుత్ సమస్యను ఎదుర్కోకుండా సోలార్ సిస్టం ద్వారా రైతులకు అతి తక్కువ ధరకే అందజేస్తుందని పేర్కొ న్నారు. విద్యుత్ కు ప్రత్యా మ్నాయంగా ఏర్పాటు చేసిన సోలార్ సిస్టంను రైతులు స ద్వినియోగం చేసుకోవాలన్నా రు. శాసన సభ్య లు పాయల శంకర్ లు మాట్లా డుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా రైతులకు పెద్దపీట వేస్తున్నారని నేడు రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవడం లేదని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రైతు సమస్యలపై ఎప్పుడు కూడా ధర్నాలు రాస్తారోకోలు ఉండేవని ఇప్పుడు ఏ ఒక్క ఆందోళన కార్యక్రమం కూడా లేదని ఆయన పేర్కొన్నారు రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని భావించి రైతుల సంక్షేమం కోసమే కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతూ అమలులోకి తీసుకొస్తుందని అన్నారు రైతు లు కేంద్ర ప్రభుత్వం ప్రవే శపె డుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తు తం రైతులు పడుతున్న కష్టా లను అధిగమించే సాంకేతి కథను అంది పుచ్చుకొని ముం దుకు సాగాలని, కేంద్ర ప్రభుత్వ పథకాల ను రైతులు సద్విని యోగ పర చుకోవాలని సూ చించారు.

# సమాచార హక్కుచట్టం బలో పేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**సమాచార హక్కు వికాస సమి తి జిల్లా అధ్యక్షుడు ఎల్లుల్ల సంతోష్ కుమార్**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి):** సమాచార హక్కు చట్టం ను బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృ షి చేయాలని సమాచార హ క్కు వికాస సమితి జిల్లా అధ్య క్షుడు ఎల్లుల్ల సంతోష్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర స మాచార హక్కు వికాస సమితి అధ్యక్షులు డాక్టర్ యర్ర మాద కృష్ణారెడ్డి పిలుపు మేరకు రా ష్ట్ర వ్యాప్తంగా ప్రతీ జిల్లాలో స మాచార హక్కు వికాస సమితి కార్యకర్తలు అవగాహనా సద స్సులు పెట్టాలన్న పిలుపు మేర కు, ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని సమాచారహక్కు వికాస సమితి కార్యాలయములో స మాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షులు ఎల్లుల సంతో ష్ కుమార్ ఆధ్వర్యములో ఆర్ టి ఐ వారోత్స వాల్లో బాగాంగ ఘనంగా సమావేశం ఏర్పాటు చేసి ఆర్ టిఐ చట్టం గురించి జిల్లా అధ్యక్షులు ఎల్లుల సంతో ష్ కుమార్ మాట్లాడుతూ జవా బుదారితనం, పారదర్శకత కో సమే సహ చట్టం ఉందన్నారు. సమాచార హక్కు చట్టం పై ప్ర తి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచారం పొందడం ప్రతి ఒక్కరి రాజ్యాం గ బద్ధమైన హక్కు అని అన్నా రు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం పౌరు లకు గల ప్రాథమిక విధులు, బాధ్యతల నిర్వహణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ చట్టాల పైన, పథకాలపైన, రాజ్యాంగం పైన కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచార హ క్కు చట్టం ప్రాముఖ్యత, దరఖా స్తు విధానం గురించి ప్రతి ఒక్క రూ తెలుసుకోవాలన్నారు. స మాచార హక్కుచట్టం సెక్షన్ (3) ప్రకారం దేశ పౌరులు అంద రూ సమాచారం పొందే హక్కు కలదని, సెక్షన్ 6 (1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని,సెక్షన్ 4(4) ప్ర కారం సమాచారాన్ని తెలుగు లో పొందవచ్చు అని, సెక్షన్ 4 (1) బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం పొందవచ్చని, సెక్ష న్ 2 జె(1) ప్రకారం ప్రభుత్వ కా ర్యాలయాల్లో రికార్డ్ వెరిఫికేష న్ చేసుకోవచ్చని, సెక్షన్ 5(3) ప్రకారం దరఖాస్తు దారులకు ప్రజా సమాచార అధికారులు సహాయం అందించాలని, సెక్ష న్ 19(1) ప్రకారం మొదటి అ ప్పీల్, 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేసి, చట్టప్రకారం నిర్ణీ త సమయంలో సమాచారం పొందవచ్చని అన్నారు. గ్రామ స్థాయి వరకు గల ప్రభుత్వ కా ర్యాలయాల్లో సమాచార బోర్డు లు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. సమాచార హ క్కు చట్టాన్ని పటిష్టంగా అమ లు చేయడం కొరకు ఆర్టి ఐ జి ల్లా కమిటీలను ఏర్పాటు చే యాలన్నారు. సమాచార హ క్కు చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబు దారితనం సాధ్యమ వుతుందన్నారు. మండల, డి విజన్, జిల్లా స్థాయిలో గల ఆ ర్టిఐ సామాజిక కార్యకర్తలు ప్ర భుత్వ ఉత్తర్వుల మేరకు ఆర్టి ఐ వారోత్సవాలు ఘనంగా ని ర్వహించాలని పిలుపు నిచ్చా రు. ఈ కార్యక్రమంలో సమా చార వికాస సమితి జిల్లా ఉపా ధ్యక్షులు మునీశ్వర్ సుదర్శన్, ఎస్ ఎచ్ విఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కర్నెవర్ శేఖర్, కమ లాకర్, తాళ్ల రవీందర్, క్రాంతి కారి హమాలి యూని యన్ గౌరవ జిల్లా అధ్యక్షులు షేక్ సై జాద్ హుస్సేన్, ఎస్ ఆర్పి సి జిల్లా అధ్యక్షులు మస్కరాజు, డైరీ అసోసియేషన్ జిల్లా అధ్య క్షులు పసుపుల విజయ్, అం బేద్కర్ మెమోరియల్ అసోసి యేషన్ గౌరవ అధ్యక్షులు బోరే కర్ గంగారాం, సమాచార హ క్కువికాస సమితి సభ్యులు మేకల జితేందర్, సామాజిక కా ర్యకర్తలు శ్రీనివాస్, తప్రే, ఆనం ద్, సుక్దేవ్ హరీష్, రాజ్ కుమా ర్ తదితరులు పాల్గొన్నారు.



# సాంగ్వి (కే )లో వైభవంగా బతుకమ్మ నిమజ్జనం...

**అదిలాబాద్ టాన్ అక్టోబర్11(ప్రజాజ్యోతి):** అదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం సాంగ్వి (కే ) గ్రామంలో శనివారం సాయంత్రం మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ నిమజ్జనం చేశారు. మహిళలు చిన్నారులు పూలను సేకరించి బతుకమ్మను అందంగా తీర్చిదిద్దారు. డప్పులు, మేళ తాళాల మధ్య బతుకమ్మలను చేతబట్టి లయబద్ధంగా బతుకమ్మ పాటలు కోలాటాలు చప్పట్లతో ఆనందోత్సవాల మధ్య ముందుకు సాగారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ పాటలతో మహిళలు కొలలు వేశారు. స్థానిక వాగులో నిమజ్జనం చేశారు. అనం తరం వారి వెంట తెచ్చుకున్న సద్ది మూటలను ఒకరికి ఒకరు పంచుకుంటూ ఆనందంగా ప్రసాదాలు స్వీకరించారు.

# స్కావెంజర్స్ పెండింగ్ జీతాలు విడుదల.

- సకాలంలో జీతాలు ఇచ్చి కుటుంబాలను ఆదుకోవాలి




**నిర్మల్, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మెన.సురేష్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ లో నియమించబడ్డ సర్వీస్ పర్సనల్ స్వేచ్ఛ కార్మికుల 2 నెల జీతాలు పెండింగ్ లో ఉన్నాయి. వెంటనే విడుదల చేయాలి. ప్రతి నెల సకాలంలో వేతనాలు అందించాలి. గత 9 సంవత్సరాల నుంచి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నామని మా సమస్యలు ఇప్పటివరకు పరిష్కారం కావడం లేదన్నారు. పాఠశాలలోని గదులను, మరుగుదొడ్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచే కార్మికులను గుర్తించాలని కోరారు. కార్మికుల జీతాలను నెల నెల బ్యాంకు అకౌంట్ ద్వారా చెల్లించాలన్నారు. పాఠశాల విద్యార్థుల సంఖ్యను బట్టి కాకుండా ప్రతి సర్వీస్ పర్సన్ వేతనం పెంచాలి. అంతేకాకుండా ప్రతి కార్మికుడికి యూనిఫామ్, ఐడి కార్డు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రమాద బీమా కల్పించాలని సౌకర్యం కల్పించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పోశెట్టి, భోజన్న,సురేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొందూర్.మల్లేష్ జిల్లా సహాయ కార్యదర్శిలు లక్ష్మణ్, లక్ష్మి, పోశెట్టి,రజిత,కోశాధికారి. రాజేశ్వర్.

# విద్యుత్ అధికారుల పొలం బాట

**బోథ్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని మర్లపెల్లి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమంలో భాగంగా రైతుల పంట పొలాల క్షేత్రాలను పరిశీలిస్తూ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు తెలుపుతూ విద్యుత్ పరంగా మరింత మెరుగైన సేవలను క్షేత్రస్థాయిలో అందించడం కోసమే పొలంబాట కార్యక్రమం అని పేర్కొన్నారు. అలాగే అన్నదాతలకు విద్యుత్ పరంగా వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించినట్లు తెలిపా రు. ఒరిగిన విద్యుత్ స్తంభాలు ఎక్కడైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, విద్యుత్ పరంగా ఏవైనా సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని పేర్కొన్నారు.

# బాలికల హక్కులను కాపాడటం అందరి బాధ్యత

- జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్
- ఘనంగా అంతర్జాతీయ బాలిక ల దినోత్సవం




**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి):** బాలికల హక్కులను కాపాడ టం అందరి బాధ్యత అని జిల్లా బాలల సంరక్షణ అధికారి రా జేంద్రప్రసాద్ అన్నారు. అంత ర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని క్రీడా పాఠశాలలో ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్స వం అని ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బాలల సంరక్ష ణ అధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆడపిల్లల రక్ష ణ, సంరక్షణ కోసం ఒక వ్యవ స్థనే పని చేస్తుందన్నారు. వారి కి కోసం ప్రత్యేకంగా జేజేబీ కో ర్టు, చైల్డ్ లైన్, ఐసీపీఎస్, ష్యూ ర్ ఎన్జీవో పని చేస్తున్నాయని తెలిపారు. ఆపదలో ఉన్నవా రు ఎవరికి భయపడకుండా డ యల్ 1098,100 నంబర్లకు కా ల్ చేయాలన్నారు. అనంతరం జిల్లా యువజన, క్రీడల అభి వృద్ధి అధికారి జక్కుల శ్రీనివా స్ మాట్లాడుతూ కష్టపడి చదు వుతూ ఉన్నత స్థాయిలో ఎద గాలన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించాల ని ఆకాంక్షించారు. అంతర్జాతీ య బాలికల దినోత్సవం సంద ర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్ర మం బాగుందన్నారు. అనంత రం బాలికలతో కలిసి కేక్ కట్ చేసి వారికి తిని పించారు. ఈ కార్యక్రమంలోష్యూర్ ఎన్జీవో జి ల్లా కోఆర్డినేటర్ వినోద్, క్రీడా పాఠశాలకోచ్ కబిర్ దాస్, డిసి పియు కౌన్సిలర్ పద్మ, చైల్డ్ హె ల్ప్ లైన్ సూపర్వైజర్ వెంకటే ష్, ష్యూర్ ఎన్జీవో ఫీల్డ్ సూపర్ వైజరలు కిరణ్, సౌజన్య లు పాల్గొన్నారు.

# నేను ఇదే ZPSS పాఠశాలలో చదివి ఎమ్మెల్యే అయ్యాను

- ఈ పాఠశాల అభివృద్ధి కొరకు మాటిచ్చాను, రూ. 5 కోట్లు మంజూరు చేయించా
- రూ. 2 కోట్లతో మహిళా డిగ్రీ కాలేజి భవన నిర్మాణానికి ని ధులు మంజూరు
- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఇచ్చోడ , అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి):** నేను ఇదే జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాలలో చదివి ఎమ్మెల్యే అయ్యాను, పాఠశాల అభివృ ద్ధికి మాటిచ్చాను రూ 5 కోట్లు మంజూరు చేయించాను అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఇటీవల భారీ వర్షం లో నీటమునిగిన ఇచ్చోడ రెసి డెన్షియల్ ఆశ్రమ పాఠశాలను నడుమంటి నీటిలో సందర్శించి ఆనాడు వారికి మాట ఇచ్చి ఈ రోజు పాఠశాల అభివృద్ధికి రూ. 50 లక్షలు మంజూరు చేయించాను అని ఎమ్మెల్యే తెలిపారు. ఇచ్చిన మాట ప్ర కారం పాఠశాలల అభివృద్ధి కొరకు రూ. 10.50 కోట్లు మం జూరు చేయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. శని వారం ఇచ్చోడ మండల కేం ద్రంలో గల ప్రభుత్వ గిరిజన బాలుర పాఠశాలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సందర్శించారు. అనంతరం మండల కేంద్రంలో గల జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాల ను సందర్శించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఇదే జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాలలో చదివి ఎమ్మె ల్యే అయ్యాయని పాఠశాలను అభివృద్ధి చేస్తానని గతంలో మాట ఇవ్వడం జరిగిందని ఇ చ్చిన మాట ప్రకారం ఈరోజు పాఠశాల నూతన భవన నిర్మా ణానికి రూ. 5 కోట్లు మంజూరు చేయించానని, అదేవిధంగా జనరల్ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ. 2 కో ట్లు మంజూరు చేయించానని, గిరిజన బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో మరమ్మతుల కొ రకు రూ. 1 కోటి, నెరడిగొండ మండలంలోని లఖంపూర్ గిరి జన ఆశ్రమ బాలికల పాఠశాల లో డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ. 1 కోటి, కుంటాల బాలికల ఆశ్రమ పాఠశాలలో డైనింగ్ హ ల్ కొరకు రూ. 1 కోటి, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన ఇచ్చోడ బాలికల రె సిడెన్షియల్ ఆశ్రమ పాఠశాల ను భారీ వర్షంలో వెళ్లి పరిశీలిం చి ఆనాడు వారికి మాట ఇచ్చి ఈరోజు వారికి రూ. 50.00 ల క్షలు మంజూరు చేయించానని అన్నారు. త్వరలోనే అన్ని ప నులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు. అభివృద్ధికి అం ద రూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ మం డల అధ్యక్షుడు ప్రీతం రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్య క్షుడు ఏనుగు కృష్ణారెడ్డి, నా య కులు పాండు, రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

**గిరిజన పాఠశాల విద్యార్థు లతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

ఇచ్చోడ మండల కేంద్రము లో ని ప్రభుత్వ గిరిజన బాలుర పాఠశాలకు రూ. 1 కోటి మం జూరు చేయించిన సందర్భంగా శనివారం బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ పాఠశాలను సంద ర్శించి విద్యార్థులతో కలిసి మ ధ్యాహ్న భోజనం చేశారు. అ నంతరం విద్యార్థులతో మాట్లా డి భోజన నాణ్యత గురించి అ డిగి తెలుసుకున్నారు. వీరితో పాటు ఆయా మండలాల నా యకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.








# పేద కుటుంబ పెళ్లికి ఓ కే ఆర్ ఫౌండేషన్ అన్నదానం

**ఖానాపూర్ అక్టోబర్ 11( ప్రజా జ్యోతి):** ఖానాపూర్ పట్టణానికి చెందిన ఓడ్డేపల్లి కృష్ణంరాజు ఒకే ఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి పలు పేద కుటుంబాల పెళ్లిళ్లు అనారోగ్య ప్రమాదవశాత్తు జరిగిన సంఘటన దృష్టిలో ఉంచుకొని ఆ కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు ఈ దరిమిలా శనివారం ఖానాపూర్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నివాసం ఉంటున్న పేద అమ్మాయి అట్కా పురం శ్రీవాణి వివాహం నిర్ణయం జరిగింది ఈ సందర్భంగా భోజనానికి సరిపడా సరుకులను ఒకే ఆర్ ఫౌండేషన్ ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఓకే ఆర్ ఫౌండేషన్ సభ్యులు కృష్ణంరాజు మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ అక్టోబర్ 11( ప్రజా జ్యోతి):** ఖానాపూర్ ప్రాంతంలో పలు ప్రమాదాలు మరణాలు సంభవించిన కుటుంబాలను ఎమ్మెల్యే బొజ్జు పటేల్ శనివారము పరామర్శించారు బాధిత కుటుంబాలను ఓదార్చి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొనికేని దయానంద్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు యూసఫ్ ఖాన్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు షౌకత్ పాషా జంగిల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# అరె కటికె సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం

**ఖానాపూర్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ లోని ఆరెకటిక సమస్యలపై శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కలిసి వినతి పత్రం సమర్పించారు ప్రత్యేకంగా మాంసపు మార్కెట్ సముదాయాలతో పాటు సంఘ భవన నిర్మాణానికి నిధులు ఇవ్వాలని సంఘ సభ్యులు కోరారు ఈ సందర్భంగా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించినట్లు కమిటీ తెలిపింది ఈ సందర్భంగా ఆరెకటిక సంఘ సభ్యులు ఎమ్మెల్యేను చా ఈ సందర్భంగా ఆరెకటిక సంఘ సభ్యులు ఎమ్మెల్యేను సాలువతోసన్మానించారు



# మద్యం టెండర్లకు స్పందన కరువు..

**మంచిర్యాల, అక్టోబరు 11:** జిల్లాలోని మం చిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి, లక్షెట్టిపేట ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో మొత్తం 73 ఏ4 మద్యం షాపుల ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించగా మరునాడు నుంచి దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించారు. మద్యం షాపుల టెండర్లలో పాల్గొనదలిచే వ్యాపా రులు గతంలో కంటే అధికంగా దరఖాస్తు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. రెండేళ్ల కాలపరిమితితో ఒక్కో షాపునకు దరఖాస్తు చేసేందుకు రూ. 3 లక్షల నాన్ రిఫండబుల్ ఫీజును ప్రభుత్వం నిర్ణయించింది. గత మద్యం పాలసీలో దరఖాస్తు రుసుం రూ. 2 లక్షలు ఉండగా, ఈసారి అదనంగా లక్ష రూపాయలను పెం చింది. జిల్లాలో మద్యం వ్యాపారం లాభసాటిగా ఉండ టం, ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చేసు కునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించడంతో లిక్కర్ వ్యాపారులు దుకాణాల కోసం పోటీపడే అవకాశాలు ఉంటాయనే భావనలో అబ్కారీశాఖ ఉంది. అందుకు భిన్నంగా వ్యాపారుల నుంచి ఆశించిన స్పందన లేక పోవడంతో దరఖాస్తుల సంఖ్య పెంచేందుకు ఎక్సైజ్ అ ధికారులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభు త్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో అబ్కారీశాఖ ఫ్లె క్సీలు ఏర్పాటు చేసి, మద్యం షాపులకు దరఖాస్తు చే సుకోవలసిందిగా ప్రచారం చేపడుతోంది. కాగా దరఖా స్తుదారులకు లక్కీ డ్రా నిరవిజేతల కొత్త దుకాణాలకు లైసెన్స్ కాలపరిమితి డిసెంబరు 1వ తేదీ నుంచి ప్రా రంభమై 2027 నవంబరు 30 వరకు అమలులో ఉండ నుంది. డిసెంబరు ఒకటవ తేదీ నుంచే దుకాణాల్లో మద్యం విక్రయాలు జరిపేందుకు అవకాశం ఉంది.దవైన్ షాపుల టెండర్లలో పాల్గొనదలిచే వ్యాపారులు గత నెల 26 నుంచి అక్టోబరు 18వ తేదీ వరకు దరఖా స్తు చేసుకోవలసి ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ ముగి యగానే, సంబంధిత వ్యాపారుల సమక్షంలో అదే నెల 23వ తేదీన లక్కీ డ్రా నిర్వహించి దుకాణాల లబ్ధిదారు లను ఎంపిక చేస్తారు. మరో పది రోజుల్లో దరఖాస్తు గడువు ముగియనుండగా, ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తం గా కేవలం 14 దరఖాస్తులు మాత్రమే వచ్చినట్లు అధి కారులు చెబుతున్నారు. గత మద్యం పాలసీలో గడువు ముగిసే సమయానికి జిల్లాలోని నాలుగు ఎక్సైజ్ సర్కి ళ్ల



పరిధిలో మొత్తం 2242 దరఖాస్తులు రాగా, ఈసారి మిగిలిన పది రోజుల్లో వ్యాపారుల నుంచి అదే స్థాయి లో స్పందన వచ్చి, అంత పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తాయా...? అన్న సందేహాలు నెలకొన్నాయి. మద్యం షాపులకు ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించ డం, స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ షె డ్యూల్ విడుదల చేయడం కొంచం అటూ ఇటుగా ఒకే సారి జరిగిపోయాయి. వైన్ షాపుల నోటిఫికేషన్ గత నెల 25న విడుదలకాగా, ఎన్నికల షెడ్యూల్ అదే నెల 29న జారీ అయింది. దీంతో అదే రోజు నుంచి మోడల్ కండక్ట్ కోడ్ అమల్లోకి వచ్చింది. కోడ్ కారణంగా రూ. 50 మించి నగదు వెంట తీసుకెళ్లడం కుదరదు. వైన్ షాపు టెండర్లకు రూ. 3 లక్షల రుసుం చెల్లించాల్సింది. ఈ క్రమంలో అంత మొత్తం ఒకేసారి తీసుకెళ్లడం కష్టసాధ్యంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. ఒకవేళ నగదు పట్టుబడితే రిస్క్‌లో పడతా మన్న భావనతో వ్యాపారులు మద్యం షాపులకు దర ఖాస్తు చేసేందుకు వెనుకంజ వేసినట్లు అధికారులు భావిస్తున్నారు. మరోవైపు మద్యం షాపులకు డ్రా ని ర్ణయించిన 23వ తేదీనే మొదటి విడుత ఎన్నికలకు షెడ్యూల్ జారీ అయింది. దీంతో ఆశించిన మేర వ్యా పారుల నుంచి స్పందన లేదనే అభిప్రాయాలు సైతం వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, స్థానిక సంస్థల ఎన్నికలపై హై కోర్టు స్టే ఇవ్వడంతో తాత్కాలికంగా బ్రేక్ పడింది. దీంతో ఇకమీదట మద్యం షాపుల టెండర్లు ఊపందుకుంటాయనే ప్రచారం జరుగుతోంది.

## ఎంబీ బీఎస్ లో సీటు సాధించిన విధ్యార్థినిని అభినందించిన కళాశాల బృందం

**లక్ష్మణ చాంద, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) :** మండలంలోని చామన పెల్లి గ్రామానికి చెందిన ఎలికి రిషి అనే విధ్యార్థిని నిజామాబాద్ లోని ఎస్ ఆర్ కళాశాల బృందం శనివారం అభినందించింది. అలాగే విద్యార్థి తల్లి దండ్రులైన ఆర్టిసి డ్రైవర్ ఎలికి పెద్దన్న మరియు లక్ష్మీలను శాలువాతో సన్మానించారు. ఈ సంవత్సరం నీట్ పరీక్ష లో విజయం సాధించి ప్రభుత్వ మెడికల్ కళాశాల లో సీటు సంపాదించటం పట్ల పలువురు అభినందించారు.ఈ సంధర్భంగా రిషి మాట్లాడుతూ తన విజయం వెనుక తల్లిదండ్రుల కృషి,త్యాగం ఉన్నదని అన్నారు. రిషి తో పాటు వారి తల్లిదండ్రులను కూడా కళాశాల యాజమాన్యం సన్మానించారు.



## డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక పై చర్చ

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అ ధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ కోసం ఏఐసీసీ పరిశీలకులు, జిల్లా ఇంచార్జ్ లు కాంగ్రెస్ పెద్దలు జిల్లా కు వస్తున్నారు. ఈ నేప థ్యంలో డిసిసి అధ్యక్షుడి ఎ న్నిక పై ఎలా ముందుకు వెళ్దాం, అధిష్టానం, ఏఐసీసీ పెద్దల దృష్టికి మన జిల్లా రాజ కీయ పరిస్థితులు, కార్యకర్తల మనోభావాలని, ముమ్ముందు జరగబోయే స్థానిక సంస్థల ఎ న్నికల గురించి, భవిష్యత్ ప్ర ణాళిక గురించి కార్యకర్తల తో ఏలేటి అశ్విన్ రెడ్డి, నరేష్ జాదవ్ సుధీర్ఘంగా చర్చించా రు. ఈ కార్యక్రమం లో కిసాన్ జిల్లా అధ్యక్షులు మల్లేష్, బోథ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, మాజీ ఇచ్చోడ మార్కెట్ కమి టీ వైస్ చైర్మన్ నాగనాథ్ అప్ప, జిల్లా ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ జాదవ్ వసంత్,గుడిహత్నూర్ మండల్ కన్వీనర్ కరుణాకర్, కుమారి మాజీ ఉపసర్పంచ్ నరేష్ రెడ్డి, సీనియర్ నాయకు లు తొడసం దౌలత్ రావ్, సంజీ వ్, ఏరెడ్ల చంద్రశేఖర్, రామ్ లక్ష్మణ్ గౌడ్, సునీల్ జాదవ్, కిషన్ పటేల్, సతీష్, బోథ్ ని యోజకవర్గం యువజన కాంగ్రె స్ ఉపాధ్యక్షులు గుడాల అనీ ష్ కుమార్ తదితరులు పాల్గొ న్నారు.





## అరె కటికె సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం

**ఖానాపూర్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ లోని ఆరెకటిక సమస్యలపై శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కలిసి వినతి పత్రం సమర్పించారు ప్రత్యేకంగా మాంసపు మార్కెట్ సముదాయాలతో పాటు సంఘ భవన నిర్మాణానికి నిధులు ఇవ్వాలని సంఘ సభ్యులు కోరారు ఈ సందర్భంగా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించినట్లు కమిటీ తెలిపింది ఈ సందర్భంగా ఆరెకటిక సంఘ సభ్యులు ఎమ్మెల్యేను చా ఈ సందర్భంగా ఆరెకటిక సంఘ సభ్యులు ఎమ్మెల్యేను సాలువతోసన్మానించారు

## వడ్డేవాడ అంగన్వాడీలో పోషణ మాసం

**ఖానాపూర్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) :** సమగ్ర శిశు సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ మాసం సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని వడ్డెవాడ తిమ్మాపూర్ స్కూల్ శాంతినగర్లలో నీ అంగన్వాడి పాఠశాలల్లో శనివారం పోషణ మాసం నిర్వహించారు ఈ సందర్భంగా బాలింతలు గర్భిణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యశాఖ ఏఎన్ఎం సిస్టర్ పద్మ హెల్త్ అసిస్టెంట్ నారాయణ లు కోరారు ఇందులో అంగన్వాడీలు గీతా రాణి మౌనిక ఆయా అనసూయ తదితరులు పాల్గొన్నారు



## సబ్ స్టేషన్ పరిధి గ్రామాల్లో మరమ్మత్తులు

**విద్యుత్ అధికారి రామ్ సింగ్ వెల్లడి**

**ఖానాపూర్ అక్టోబర్ 11( ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ 33 / 11 కేవీఎస్ఎస్ మరమ్మత్తుల కోసం ప్రతి నెల రెండవ శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడి పలు మరమ్మత్తుల కార్యక్రమాలు నిర్వహించి న్నట్లు విద్యుత్ అధికారి రామ్ సింగ్ తెలిపారు 33/11 ఖానాపూర్, సుర్జాపూర్, కడం, లింగాపూర్, బెల్లల్ గ్రామాలలో నెలవారి మరమ్మత్తుల కొరకు, 33కెవి కడెం, ఖానాపూర్ ఫీడర్ పైన చెట్ల కొమ్మలను తొలగించుటకు విద్యుత్ లైన్లో ఉన్న మరమ్మతులను సరి చేయుట కోసం విద్యుత్ సరఫరా నిలిపి ఈ సబ్ స్టేషన్ పరిధిలో వచ్చే గ్రామాలన్నిటిలో విద్యుత్ స్తంభాలకు అంతరాయం కలిగించే చెట్ల కొమ్మలను తొలగించి అక్కడక్కడ గల సబ్స్టేషన్లో అదు నాథంగా తీర్చిదిద్దేందుకు తిరిగి నెల దాకా ఇబ్బందులు కలక్కుండా మిషనరీ మరమతలు చేశామన్నారు రైతులకు ముఖ్య గమనిక త్రీఫేస్ కరెంటు అంతరాయమున పోయిన కరెంటు మూడు గంటలు శనివారం రాత్రి సమయంలో ఇవ్వడం జరుగుతుందని విద్యుత్ అధికారి రాంసింగ్ వివరించారు

